


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 20 జూలై 2025

పేజీలు 8



డా. మధుసూదన్‌రావు


కత్తి శ్రావణిరెడ్డి

గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన ఓ కుట్ర నంద్యాలలో భూ వివాదానికి తెర లేపింది. రాష్ట్ర సచివాలయంలో అప్పటి ప్రభుత్వంలో చక్రం తిప్పిన సచివాలయ ఉద్యోగుల సంఘం కీలక ప్రతినిధి వ్యూహ రచన నంద్యాల శివారులోని రైతునగరంలో యాక్షన్ మొదలైంది. రాష్ట్ర రాజధాని అమరావతిలో కథ రచించగా నంద్యాలను అనుకొని ఉన్న ఓ ఫ్యాక్షన్ నియోజకవర్గంలో ఇందుకు సంబంధించి స్క్రీన్ ప్లేను రూపొందించి నంద్యాల జిల్లా కేంద్రంలో దర్శకత్వం చేపట్టారు. నంద్యాల రైతునగరంలో భూ ఆక్రమణ, ఫ్యాక్షనిజాన్ని తలపిస్తుంది. వైద్యుడిపై సామ వేద దండోపా యాలు ప్రయోగించేశారు. రాజీకి రమ్మని అస్త్ర శస్త్రాలను సంధించారు. రాజీకి వచ్చే ప్రసక్తే లేదని వైద్యుడు తేల్చి చెప్పడంతో భూ ఆక్రమణకు పురుడు పోసుకుంది. గత నెల 13 నుంచి ఆ నెల చివరి వరకు భూ ఆక్రమణ రోజుకో మలుపులు తిరుగుతూ రెవెన్యూ, పోలీసు శాఖల ఉన్నతాధికారులకు ఫిర్యాదు వరకు వెళ్లింది. భూ ఆక్రమణలో రైతునగరం స్మశాన వాటిక ఉండటంతో కీలక మలుపు తిరిగింది. స్మశాన వాటిక కొలతలు వేసేందుకు వెళ్లిన రెవె న్యూ బృందంపై ఒక శాఖ నుంచి ఒత్తిళ్ళు వచ్చాయన్నది బహిరంగ రహస్యంగా కనిపిస్తుంది. ఇదే సమయంలో భూ వివాదం టీడీపీ అధిష్టానం దృష్టికి వెళ్లినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం స్మశాన వాటిక కొలతలపై ప్రతిష్టంబన కొనసాగుతున్న నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.

నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో

మిగతా 2లో

- సచివాలయ వ్యూహం .. రైతునగరం యాక్షన్
- కథ అమరావతి.. స్క్రీన్ ప్లే ఫ్యాక్షన్ నియోజకవర్గం.. దర్శకత్వం నంద్యాల
- ఫ్యాక్షనిజాన్ని తలపిస్తున్న భూ ఆక్రమణ
- వైద్యుడిపై సామవేద దండోపాయాలు
- స్మశాన వాటిక కొలతల పై ప్రతిష్టంబన
- టీడీపీ అధిష్టానం దృష్టికి..!

## గత ప్రభుత్వంలో కుట్ర..

# నంద్యాల భూ వివాదం


పొలంలో కంచె వేసిన దృశ్యం

### మాది చేతల ప్రభుత్వమే కాని..

## మాటల ప్రభుత్వం కాదు

- మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి


ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి

**అవుకు, మేజర్‌న్యూస్ :** తమ ప్రభుత్వం చేతల ప్రభుత్వమే కాని కల్లబొల్లి కబుర్లు చెప్పే ప్రభుత్వం కాదని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆయన శనివారం సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా అవుకు మండలంలోని శివవరం గ్రామంలో పర్యటించారు. గ్రామానికి వచ్చిన ఆయనకు ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. మొదట రూ.60 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అన్నారు. తల్లికి వందనం, పింఛన్‌ల పెంపు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్‌ను తాము అమలు చేస్తున్నామని అలాగే ఆగష్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్లు మంత్రి బిసి తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రం నుంచి పారిపోయిన పరిశ్రమలను తిరిగి రప్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని

మిగతా 2లో

## జిల్లాలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం

- ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి నెల గడువు
- రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్



2లో

- రాష్ట్ర మంత్రి టి.జి భరత్
- అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌ను సందర్శించిన మంత్రి

### పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలా అండగా ఉంటాం..

**కర్నూలు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి ( ఏపి.ఎస్.జి.యన్ ) లో మంత్రి టీజీ భరత్ పర్యటించారు. ముందుగా , అచ్యుతాపురంలోని ఏపీఐఐసీ జోనల్ కార్యాలయంను సందర్శించి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మరియు ఏపీఐఐసీ ప్రధాన కార్యాలయ ఇంజనీరింగ్ విభాగపు సిబ్బందితో, అనకాపల్లి జోన్ యందు ప్రస్తుతం జరుగుచున్న ప్రాజెక్ట్ పనుల పురోగతిని సమీక్షించారు. నక్కపల్లి క్లస్టర్ యందు బల్క్ డ్రగ్ ప్రాజెక్ట్ మరియు ఏ. ఎమ్. ఎన్ ఎస్ ప్రాజెక్టుల పురోగతి గురించి సిబ్బంది మరియు కాంట్రాక్టర్‌లతో సమీక్షించారు. అచ్యుతాపురం సెజ్ లో గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్ట్ పనుల పురోగతి గురించి సమీక్ష చేశారు.

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలో స్వచ్ఛత ప్లాస్టిక్ నిర్మూలనలో మంత్రి ఫరూక్‌తో పాటు కలెక్టర్ రాజకుమారి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.


మున్సిపల్ కార్యాలయం వద్ద దుకాణాలను పరిశీలిస్తున్న మంత్రి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి

మిగతా 2లో

# డీఎస్పీల బదిలీలు

2లో

- కర్నూలు మహిళా డీఎస్పీగా ఉపేంద్రబాబు

### శ్రీశైలం డ్యాంకు..

## భారీగా వరద నీరు

- డ్యాం గేట్లు ఎత్తివేసే అవకాశం
- జూరాల,సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా 1,52,788 క్యూసెక్కుల నీరు
- 882.10 అడుగులకు చేరిన డ్యామ్ నీటిమట్టం
- రెండు జల విద్యుత్ కేంద్రాలో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి

2లో



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతమైన జూరాల, సుంకేసుల ప్రాజెక్టు నుండి శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.ఎగువన కురిసిన వర్షాల కారణంగా కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుంది.దీంతో శ్రీశైలం జలాశయానికి గతంలో ఎన్నడు లేని విధంగా మే నెలలోనే నీటి చేరిక ప్రారంభమైంది. ప్రవహిస్తున్న వరద నీరు కారణంగా డ్యామ్ నీటిమట్టం వేగంగా పెరుగుతూ పూర్తిస్థాయికి చేరువులో ఉంది.దీంతో శ్రీశైలం వద్ద కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.

# జిల్లాలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం

(మొదటిపేజి తరువాయి..)



స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులు

నంద్యాల మున్సిపాలిటీలో దాదాపు 700 మంది సిబ్బంది పనిచేస్తున్నారని వీరందరూ సమన్వయంతో పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు విరివిగా చేపట్టాలన్నారు. మున్సిపల్ అధికారులు అక్రమ కట్టడాలపై దృష్టిపెట్టి నివారించాలన్నారు. బ్రాందీషాపులు, హోటళ్ళ దగ్గర డిస్పోజబుల్ గ్లాసులు వేసి ఆ ప్రాంతాలను అపరిశుభ్రంగా మారుస్తున్నారని వీటిపై పోలీస్, మున్సిపల్ యంత్రాంగం దృష్టిపెట్టి తగు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో మొక్కలు పెంచి పచ్చదనాన్ని పెంచడంతో పాటు డ్రైనేజీ, రోడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తోపుడు బండ్ల వ్యాపారులు కుళ్లిపోయిన తినుబండారాలు విక్రయిస్తుంటారని వీటిపై ఫుడ్ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. పి-4 ద్వారా పేదరిక నిర్మూలనకు సీఎం విశేష కృషి చేస్తున్నారన్నారు. జిల్లాలో ఎన్నో వనరులు ఉన్నాయని ప్రభుత్వం చేసే అభివృద్ధి ప్రజలకు తెలియజేసి వారికి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది మొదటి నెల జనవరి నుంచి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు జరుపుకుంటున్నామని ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములై మన ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజబుల్ గ్లాసులు పూర్తిగా నివారించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ప్లాస్టిక్ బ్యాన్ చేస్తే వాటి ఉత్పత్తిదారులు నష్టపోకుండా వారికి ప్రత్యామ్నాయ ఉపాధి జూట్ బ్యాగ్స్, పేపర్ బ్యాగ్స్ తయారు చేసి ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయన్నారు. ప్లాస్టిక్‌ను కాల్చివేయడం వల్ల వాటి నుంచి రసాయనాలతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని మనకు ఎటువంటి చెడు వ్యసనాలు లేనప్పటికి మనం చేస్తున్న పనులు అపరిశుభ్రత వాతావరణం వల్ల జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి కార్యాలయంలో తమ పపరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌లు పాల్గొన్నారు. కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్ ఆవరణంలో చెత్తాచెదారాన్ని, పిచ్చ మొక్కలను తొలగించారు. కలెక్టరేట్ పరిసరాలలో ఉన్న చెత్తను, ప్లాస్టిక్‌ను ఏరివేసి శ్రమదానం చేశారు. భారత ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ఎన్ఎల్ఎం టీంకు వివరించాలి:జిల్లాలో భారత ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలను నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులకు వివరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని తమ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాజకుమారి ఎన్ఎల్ఎం టీం సభ్యులు, జిల్లా అధికారులతో భారత ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19 నుంచి 29వ తేదీ వరకు జిల్లాలోని నంద్యాల, ఉయ్యాలవాడ, జూపాడుబంగ్లా మ ండలాలకు సంబంధించిన 8, పంచాయతీలలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. వీరికి మన జిల్లాలో భారత ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయి వంటి విషయాలను క్షేత్రస్థాయిలో క్లుప్తంగా వివరించాలన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన పనులను అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. డ్వామా పిడి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ, వ్యవసాయ శాఖ, జిల్లా పంచాయతీ అధికారి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**:– డిఐజి కోయ ప్రవీణ్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ అన్నారు. శనివారం రోడ్డు భద్రతపై జిల్లావ్యాప్తంగా ఉన్న ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో రహదారుల భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌లు మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపకుండ తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బైక్‌లు నడిపేవారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామన్నారు.

## నిషేధిత ప్లాస్టిక్‌ను ఉపయోగించరాదు

**:– డిఆర్ఓ వెంకట నారాయణమ్మ**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నిషేధిత ప్లాస్టిక్‌ను ఎవ్వరు ఉపయోగించరాదని డిఆర్ఓ వెంకట నారాయణమ్మ అన్నారు. శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలో స్వచ్చాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఉద్యోగులు, స్థానికులతో ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడడం వలన డ్రైనేజీ వ్యవస్థ, కాలువలు, నదులు కలుషితమవుతున్నాయని, నేటి నుండి ప్రతిఒక్కరు ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రతిఒక్కరు తమవంతు కర్తవ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి రాబోయే తరానికి మంచి కాలుష్యాన్ని అందించేందుకు కృషి చేయాలన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఆర్ఓ వెంకట నారాయణమ్మ

## రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఎరువులు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఎరువులు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారిణి స్వాతి తెలిపారు. 36 టన్నుల డిఏపి, 96 టన్నుల యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## కూటమి మేనిఫెస్టో హామీలకు లేదు షూరిటీ..మోసాలే గ్యారెంటీ..

**:– మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వ ఏడాది పాలన మొత్తం మోసాలేనని కూటమి మేనిఫెస్టో హామీలకు లేదు షూరిటీ..మోసాలే గ్యారెంటీ..అని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రజలతో అన్నారు. శనివారం మండల పరిధిలోని హుస్సేనాపురం గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి ప్రజలు, వృద్దులు, మహిళలతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు తల్లికి వందనం రూ. 15వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారని, అర్హులైన చాలామందికి పథకం వర్తించలేదన్నారు. అన్నదాత సుఖీభవ రెండో ఏడాది కూడా అందలేదన్నారు. ఉచిత బస్సు, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి ఇలా ప్రతి పథకాన్ని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని వైసిపి విడుదల చేసిన క్యూఆర్ కోడ్‌ను ప్రజలతో స్కాన్ చేయించి చంద్రబాబు మోసాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రజలు వారి సమస్యలను మాజీ ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం గ్రామ దేవత సుంకులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రంగనాథ్ గౌడ్, హుస్సేనాపురం గ్రామ నాయకులు జికె వెంకన్న, గోపారమణారెడ్డి, మోహన్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, గుర్రాల చెన్నారెడ్డి, తిరుపాలు, యువరాజు, మేకల రవి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలా అండగా ఉంటాం..

**(మొదటిపేజి తరువాయి..)** ఏం ఎస్ ఎం ఈ పార్కుల అభివృద్ధి మరియు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన భూ కేటాయింపుల వివరాలు, సదరు ప్రాజెక్ట్ ల అమలు గురించి సమీక్ష చేశారు. అనంతరం అనకాపల్లి ఇండస్ట్రియల్ జోన్ పారిశ్రామికవేత్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించి, వారు ప్రభుత్వం నుండి కోరుతున్న ఉపశమనములు, మరియు వారు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలు గురించి చర్చించారు. అనంతరం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా అచ్యుతాపురం ఏ.ఈ. టి.ఎల్ కేంద్రాన్ని సందర్శించి, ప్రస్తుత వ్యర్థాల నిర్వహణ సామర్థ్యం మరియు వ్యర్థాల నిర్వహణ కెపాసిటీ పెంపు గురించి ఆరా తీశారు. అనంతరం పలు సంస్థలను సందర్శించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటుందన్నారు. అచ్యుతాపురం సెజ్ లోని పారిశ్రామికవేత్తలు తెలియజేసిన సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ వర్క్స్ చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్‌తో ఏడాదిలోనే తొమ్మిదిన్నర లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

## శ్రీశైలం డ్యాంకు.. భారీగా వరద నీరు

**(మొదటిపేజి తరువాయి..)** డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు..నీటి నిల్వ సామర్థ్యం215.8070 టీఎంసీలు.కాగా శనివారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 882.10 అడుగులకు చేరుకుంది.ఇదే సమయానికి జూరాల,సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా 1,52,788 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. రిజర్వాయర్లో పూర్తిస్థాయి నీటి నిల్వలు ఉండటంతో రెండు జల విద్యుత్ కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి చేపడుతున్నారు.ఆంధ్ర పరిధిలోని కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో గడిచిన 24 గంటల వ్యవధిలో 17.403 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు.అలాగే తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో17.569 మిలియన్ యూనిట్ల విద్యుత్ను ఉత్పత్తి చేశారు. జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా కుడిగట్టు జల విద్యుత్ కేంద్రానికి32,310 క్యూసెక్కులు ఎడమ గట్టు విద్యుత్ కేంద్రానికి 36,525 క్యూసెక్కులు,హెచ్ఎన్ఎస్ఎస్ కు 1,013 క్యూసెక్కులు,మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 800 క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.నీటి ఆవిరి రూపంలో 203 క్యూసెక్కుల నీరు ఆవిరైంది.ప్రస్తుతం జలాశయంలో 199.7354 క్యూసెక్కుల నీరు నిల్వగా ఉంది.విద్యుత్ ఉత్పత్తి ద్వారా 67,617 క్యూసెక్కుల నీటిని దిగువనున్న నాగార్జున సాగర్ కు విడుదల చేశారు.వరద ఉధృతి భారీగా పెరిగితే ఈ రెండు రోజుల్లోగా ఏ సమయంలోనైనా ఈ ఏడాది రెండవసారి డ్యామ్ రేడియల్ క్రస్ట్ గేట్లు ఎత్తే అవకాశం వుంది.

## డిఎస్పీల బదిలీలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖలో పనిచేస్తున్న 6మంది డిఎస్పీలను బదిలీ చేస్తున్నట్లు శనివారం రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో పనిచేస్తున్న ఉపేంద్రబాబును కర్నూలు మహిళా డిఎస్పీగా నియమించారు. కర్నూలు మహిళా డిఎస్పీగా పనిచేస్తున్న శ్రీనివాసాచారిని గుంతకల్లుకు బదిలీ చేశారు. టెక్కలిలో పనిచేస్తున్న ఎం భార్గవిని ఎమ్మిగనూరు డిఎస్పీగా బదిలీ చేశారు. బదిలీ అయిన వారు వెంటనే తమ విధులకు హాజరు కావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## మాది చేతల ప్రభుత్వమే కాని మాటల ప్రభుత్వం కాదు

**(మొదటిపేజి తరువాయి..)**




సిసి రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి

తద్వారా రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి చేయడమే కాకుండా నిరుద్యోగ సమస్యను తీర్చడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాదయాత్రల పేరుతో వైసీపీ అధ్యక్షుడు జగన్ పర్యటనలు చేసి ప్రజల్లో భయభ్రాంతులను నింపడం ద్వారా శాంతి భద్రతల సమస్యలు తలెత్తేలా చేస్తున్నారని అసలు పాదయాత్రల అవసరం ఎందుకు వచ్చిందని తమ ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేకనా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కొన్ని గ్రామ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా ప్రణాళికాబద్ధంగా శివవరం గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. భూ సమస్యకు సంబంధించి పరిష్కరించాలని అక్కడే ఉన్న తహశీల్దార్‌కు వెంటనే ఆదేశాలు ఇచ్చారు. కొంత మంది మహిళలు తల్లికి వందనం తమకు రాలేదని మంత్రికి తెలియజేయగా సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఐవి పక్కీరా రెడ్డి, అవుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఐవి ఉగ్రసేనా రెడ్డి, బనగానపల్లె మార్కెట్ యార్డు చైర్మెన్ కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సల్ల విజయభాస్కర్ రెడ్డి, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటరమణ నాయక్, గిరిజన కార్పోరేషన్ డైరెక్టర్ అరుణ్ నాయక్, స్థానిక నాయకులు పుల్లా రెడ్డి, బాలి రెడ్డి, శివశంకర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు తిక్కన్న, దంతెర్ల రమణ, బైరెడ్డి భాస్కర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మారం భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సాంబశివా రెడ్డి, పలువురు నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై ర్యాలీ




**చాగలమర్రి మేజర్ న్యూస్ :**స్వర్ణాంధ్ర స్వచ్ఛంద ర్యాలీ కార్యక్రమంలో భాగంగా నేడు చాగలమర్రి గ్రామపంచాయతీ నందు కార్యక్రమం నిర్వహించడం అయిన ది ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమంలో జూలై మాసపు తీమ్ సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి చాగలమర్రి గ్రామం లో ఉన్నటువంటి వ్యాపారస్తులందరికీ నోటీసులు ఇవ్వడం జరిగింది. తదుపరి గ్రామంలో పురవీధుల గూడా ర్యాలీ నిర్వహించి గాంధీ సెంటర్ నందు స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయడమైనది ఈ కార్యక్రమంలో, చాగలమరి గ్రామపంచాయతీ సర్పం చ్ తులశమ్మ మండల ప్రత్యేక అధికారి జగ్గయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేంద్రప్రసాద్ మండల ఇంజనీం కొండారెడ్డి చాగలమర్ మేజర్ గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి తారకేశ్వ రి, ఏపీవో నాగమ్మ మండల కోఆర్డినేటర్ రాజ్ కుమా ర్, సచివాలయ సిబ్బంది పారిశుద్ధకార్మికులు పాల్గొన్నారు.

## ఉద్యానవనాల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించండి

### ః- నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ ఆదేశం

**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ ః** నగర పరిధిలో ఉన్న ఉద్యానవనాల అభివృద్ధికి ప్రతిపాదనలను రూపొందించాలని నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎల్ఐసి ఎంప్లాయిస్ కాలనీ, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ, వీనస్ కాలనీ, ప్రేమ్నగర్ ప్రాంతాల పార్కులను కమీషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాధాన్యత క్రమంలో పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ప్రతి పార్కులో కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతి పార్కులో పచ్చదనం పెంపొందించాలని సూచించారు. హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, డిఈఈ గంగాధర్, ట్రైనీ ఏఈ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.


పార్కును పరిశీలిస్తున్న కమీషనర్ విశ్వనాథ్

## గాజులదిన్నె ప్రాజెక్టుకు ఎల్లెల్సీ నీరు మళ్లింపు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** వర్షాకాలంలో కూడా ఈ ఏడాది గాజులదిన్నె ప్రాజెక్టు కు వరద నీరు లేక పోవడంతో వెలవెల పోతుంది. ప్రస్తుతం ప్రాజెక్టు లో కేవలం 1టీఎంసీ నీరు మాత్రమే ఉంది. శనివారం తుంగభద్రదిగువ కాలువ కు 186 క్యూసెక్కుల నీరు గోనెగండ్ల కు చేరాయి. ఆ నీటిని గోనెగండ్ల ఎస్కేప్ చానల్ ద్వారా ఎల్లెల్సీ అధికారులు 111 క్యూసెక్కుల నీటిని గాజులదిన్నె ప్రాజెక్టుకు మళ్లించారు. మిగిలిన 75 క్యూసెక్కుల నీటిని కోడుమూడు కు మళ్లించారు. ప్రస్తుతం ఎల్లెల్సీ ద్వారా విడుదల అయిన నీరు తాగునీటికి మాత్రమే ఉపయోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పంట భూములకు తరువాత విడుదల చేస్తామని తెలిపారు. ఇక తాగునీటి పథకాలకు నీటి ఇబ్బంది ఉండదని అధికారులు పెర్కొన్నారు.


గాజులదిన్నె ప్రాజెక్టుకు ఎల్లెల్సీనీటిని మళ్లిస్తున్న దృశ్యం

## తల్ సైనిక్ క్యాంపులో జి పుల్లయ్య కళాశాల విద్యార్థి ప్రతిభ


సుశాంత్ను అభినందిస్తున్న చైర్మన మోహన్ కుమార్ తదితరులు

**కల్లూరు, మేజర్న్యూస్ ః** అనంతపురంలో ఈ నెల 7నుండి 16వ తేదీ వరకు జరిగిన ఇంటర్ గ్రూప్ తల్ సైనిక్ పోటీలలో జి పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి బి సుశాంత్(ఈసిఈ) పాల్గొని టెంట్ పిచ్చింగ్ మరియు అబ్స్టికల్ ట్రైనింగ్లో తన నైపుణ్యాన్ని ప్రదర్శించి బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా శనివారం రవీంద్ర విద్యా సంస్థల చైర్మన్ జీవిఎం మోహన్ కుమార్ సుశాంత్ను అభినందించారు. మోహన్ కుమార్ మాట్లాడుతూ ఎన్సిసి వల్ల క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి మరియు సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందిస్తుందన్నారు. ఇది రక్షణ దళాలలో ఉద్యోగ అవకాశాలను మెరుగు పరుస్తుందన్నారు. ప్రత్యేకించి రాత పరీక్షలో రాయితీలు మరియు బోనస్ మార్కులను అందిస్తుందని తెలియజేశారు. కళాశాలలో ఎన్సిసి ప్రారంభించిన అతి తక్కువ కాలంలోనే విద్యార్థులు తమ ప్రతిభను చాటి ఇలా పతకాలు సాధించడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా రిపబ్లిక్ పెరేడ్లో కళాశాల తరుపు పాల్గొన్న ధరణి కుమార్కు ఎన్సిసి కమాండర్ ఇటీవల అందచేసిన జ్ఞాపికను బహుకరించి ఇరువురిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.సి శ్రీనివాసరావు, డీన్ అడ్మిన్ డా.ఎం గిరిధర్ కుమార్, డీన్ స్టూడెంట్ అఫైర్స్ జీ శశికుమార్, ఏఎన్ఓ ఎన్సిసి అసిస్టెంట్ ప్రొఫెసర్ మధు పాల్గొన్నారు.

## ఉద్యోగఅవకాశాలే లక్ష్యంగా అడుగులేద్దాం

### ★ సెంయిట్జాన్స్ ఇంజనీర్ కళాశాలలో శిక్షణ


శిక్షణాతరగతుల్లో మాట్లాడుతున్న ప్రిన్సిపల్

**ఎమ్మిగనూరు, మేజర్న్యూస్ ప్రతినిధి :** చదువులు ఉన్నతం అయినప్పుడు చదువులకు తగ్గట్టు ఉద్యోగఅవకాశాలను పొందడమే లక్ష్యంగా అడుగులేద్దాం అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ కళాశాల విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం కళాశాలలో బెంగళూరుకు చెందిన టిఏపి అకాడమికి చెందిన రిసోర్స్పర్సన్ హర్షిత్ అద్వర్యంలో సెయింట్జాన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ఫైనల్స్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కడున్నా సాదించుకోవాలనే అంశాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా 300 మంది విద్యార్థులకు ఉద్యోగాలు సాదించాలనే అంశంపై అవగాహన పొందారు.ఇంతటితో శిక్షణ కార్యక్రమాలు నిలవరించడం అంటూ జరగదని ఆఘస్టు నెల 30 రోజులు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు ఎలా సాదించుకోవానే అంశాలపై శిక్షణ అందించడం కళాశాల ప్రథమ కర్తవ్యంగా ఉంచుకొందన్నారు. ఇక్కడి చదువులు అభ్యసించిన విద్యార్థుల జీవితాలు అందలం ఎక్కించాలనే సంకల్పంతో కళాశాల ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో అద్యాపక బృందం పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ప్రత్యేక అధికారి,ఎంపీడీవో




**పాములపాడు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తుంది ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో ప్రత్యేక అధికారి రాజు,ఎంపీడవో చంద్రశేఖర్ అధికారులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం ఎదుట ప్రతిజ్ఞ చేయించారు అనంతరం బస్టాండ్ సర్కిల్ వద్ద కు ర్యాలీ నిర్వహించారు మానవహారంగా ఏర్పడి సందేశం ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని పర్యావరణాన్ని కలుషితం చేసి ప్రతి ఒక్కరు నష్టపోతామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏపీఎం ఉమామహేశ్వరి,ఈవోఆర్డి సులోచన, సి సి కృష్ణారెడ్డి, అంగన్వాడీ సిబ్బంది నాగమణి, శివలక్ష్మి,ఉపాధి సిబ్బంది రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అవసరం మేరకు యూరియా వినియోగించండి



**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియాని వినియోగించుకోవాలని బండి ఆత్మకూరు వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు.ఈర్నపాడు, కడమలకాలువ రైతు సేవ కేంద్రాలకు చేరిన యూరియాను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు సేవ కేంద్రాలకు 240 మెట్రిక్ టన్నుల యూరియా, 75 మెట్రిక్ టన్నుల డిఏపి రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉన్నదన్నారు. ఖరీఫ్ 2025లో పంటలు సాగు చేసిన రైతులందరూ పంట నమోదు చేసుకోవాలని, తద్వారా ప్రభుత్వం అందించే రాయితీలకు అర్హులవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రామకృష్ణ,వ్యవసా య విస్తరణ సిబ్బంది వసుంధర విహెచ్ఏ నాగార్జున రెడ్డి, రైతులు చెన్నారెడ్డి ,బండి శీను ప్రతాపరెడ్డి నాగేంద్ర పలువురూ పాల్గొన్నారు.

## ఉపాధిలో పంది కొక్కులు..ఉపాధి లక్ష్యాలకు తూట్లు.!



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో సామజిక తనిఖీపై ప్రజా వేదిక నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపాధి హామీపిడి వెంకట రమణయ్య, అసిస్టెంట్ పిడి. మాదవిలత,ఎస్టిఎం కొనయ్య,ఏపీడి అలిపిరా తనిఖీ తీరును నిర్వహించగా తనిఖీలో భారీగా అక్రమాలు వెలుగుచూశాయి.ఉపాధిలో డిమాండ్ నుండి వర్క్ అనుమతులు,పనిప్రదేశం, మస్టర్ వెరిఫికేటిన్, కొలతలు,పేమెంట్ చేసేంత వరకు అధికారుల పర్యవేక్షణ లోనే మొత్తం జరిగుతుంది.కుటుంబానికి జాబ్ కార్డు కావాలన్నా దాని ఇవ్వాల్సింది అధికారులే శ్రామికులు మాత్రం అధికారులు రోజుకు వంద పేమెంట్ చేసిన రెండువందలు పేమెంట్ చేసిన తీసుకున్నారు కానీ అన్ని అధికారాలు అధికారుల చేతిలో ఉండగా అక్రమాలు ఎలా జరుగుతాయో అధికారులకే తెలిసుండాలి. నేడు మండలంలో జరిగిన సామజిక తనిఖీలో పారదర్శకత కనిపించలేదు.ఉపాధి లక్ష్యలకు తూట్లు పొడిచారు.వర్క్ ఐడి లలో భారీగా అక్రమాలు ఉన్నప్పటికి మస్టర్ లో బినామీ పేర్ల పై విచారణ జరగడం చాలా విడురం. అక్రమాలుకు ఆజ్యం పోసిందేవ్వరు పేమెంట్ చేసిన అధికారులది కదా? సింగల్,డబుల్ జాబ్ కార్డులు మంజూరు చేసింది అధికారుల కదా? మస్టర్ వెరిఫికేషన్ లో బినామీ పేర్లను ఎందుకు అదికారులు గుర్తించలేదు. ఐరిస్ అని, పేస్ యాప్ అని, ఫోటో అని ఇలా అన్ని రకాల వెరిఫికేషన్ ఉన్నప్పటికి అక్రమాలు జరుగుతున్నాయాంటే ముమ్మాటికీ అధికారుల తప్పిదమే అని ప్రజలు పెదవి విరుస్తున్నారు.కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు సామజిక తనిఖీ తీరులో బట్టబయలయింది.

## చంద్రబాబు తోనే సుపరిపాలన సాధ్యం



**ప్యాపిలి మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషా స్పందన లభిస్తుందని, తెలుగు దేశం ప్రభుత్వం లోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని టిడిపి నాయకులు గండికోట రమేష్, కడితం ప్రతాప్ రెడ్డి, లక్ష్మి రంగారెడ్డిలు అన్నారు. శనివారం పట్టణంలోని క్రిందిగేరిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు నిర్వహించారు. గ్రామంలోఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి కరపత్రాల రూపంలో ప్రజలకు అందజేశారు.

## ఇంటి నుంచే తపాలా సేవలు


పోస్టల్ ఇన్స్పెక్టర్ వై.నాగరాజు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** అడ్వాన్స్డ్ పోస్టల్ టెక్నాలజీ 2.0 తో అనేక రకాల సేవలను ఇంట్లో నుంచే సెల్ ఫోన్ ద్వారా సౌలభ్యాన్ని పొందే ఏర్పాటు చేసినట్లు ఎమ్మిగనూరు పోస్టల్ ఇన్స్పెక్టర్ వై. నాగరాజు తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో అయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్వాన్సుడు పోస్టల్ టెక్నాలజీ 2.0 ఈనెల 22వ తేదీన ఎమ్మిగనూర్ సబ్ డివిజన్ పరిధిలోని దాదాపు 90 పోస్ట్ ఆఫీస్ లలో అమలు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సేవలను ప్రారంభించేందుకు వీలుగా ఈనెల 21వ తేదీన ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధి లోని సబ్ పోస్ట్ ఆఫీస్ లో, 71 బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో ఎలాంటి లావాదేవీలు నిర్వహించబడవు అని తెలిపారు. 2.0 ను సజావుగా సమర్థవంతంగా ప్రజల్లోకి వెళుతుం దని నిర్ధారించుకునేందుకు తాత్కాలికంగా 21వ తేదీన అన్ని రకాల సేవలను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం | 20 జూలై 2025

# అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని సాయి నగర్, వాల్మీకినగర్ కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అధికారులతో కలిసి పనులను శనివారం పరిశీలించారు. రూ.30 లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజీ, సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అన్నారు. పనులను వేగంగా చేపట్టేందుకు అధికారులు చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈ నాగశ్రీనివాసులు, ఏఈ చెంచయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# పచ్చధనాన్ని పెంపొందించుకుందాం

**– ఆర్‌యు ఉప కులపతి**



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరం పచ్చధనాన్ని పెంపొందించుకునేందుకు కృషి చేద్దామని రాయలసీమ యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య వెంకట బసవరావు అన్నారు. శనివారం యూనివర్సిటీ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివాస్‌లో బాగంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించుకున్నప్పుడే ఆనందం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో రిజిస్టర్ విజయ్‌కుమార్ నాయుడు, రెక్టార్ ఆచార్య ఎన్‌టికె నాయక్, వర్సిటీ ప్రిన్సిపల్ ఆచార్య సివి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోడిగుడ్డు నిమ్మరసం ద్రావణంతో పూత పిందే

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయంలో పూత పిందే రావడానికి కోడిగుడ్డు నిమ్మరసం ద్రావణం ఎంతో ఉపయోగపడుతుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలిపారు. శనివారం ఆళ్లగడ్డ మండలం మర్రి పల్లె గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అయిన నాగేష్ , డిజిటల్ అశోక్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి కోడిగుడ్డు నిమ్మరసం ద్రావణం తయారు చేశారు. 1500 కోడిగుడ్లు 2000 నిమ్మ కాయలు 100 లీటర్ల డ్రమ్ములో కలిపి ద్రావణం చేశారు. దీనివల్ల పూత పిందే బాగా రావడంతో పాటు పెరుగుదలకు ఉపయోగపడుతుందని. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నాగేష్ తెలియజేశారు. ఇందులో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, డిజిటల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా ‘సుపరిపాలనలో తొలి అడుగు’

- **ఆదోనిలో ఇంటింటికీ వెళుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు**
- **నియోజకవర్గంలో 50 వేల ఇంటి గడపలకు వెళ్ళి జిల్లాలోనే రికార్డ్ సృష్టించామని వెల్లడి**



ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్ :** ఆదోని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు నేతృత్వంలో కొనసాగుతున్న ‘సుపరిపాలనలో తొలి అడుగు’ అనే కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా కొనసాగుతుంది. నియోజకవర్గంలో మీనాక్షినాయుడుతో పాటు ఇతర టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్ళి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. శనివారం టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిలతో కలిసి ఆయన పట్టణంలోని 21వ వార్డు శివ శంకర్ నగర్, మహాత్మా గాంధీ నగర్ కాలనీలలో పర్యటించారు. ఏడాదికాలంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం ద్వారా దాదాపు 50 వేల ఇంటి గడపలకు వెళ్ళి కర్నూలు జిల్లాలోనే ఆదోని నియోజకవర్గం రికార్డ్ సృష్టించినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి వార్డు, ప్రతి గ్రామంలో పర్యటించడమేగాక ప్రజా సమస్యలను తెలుసుకుని ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని, ఆ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తామందరూ కృషి చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంతో సుభిక్షంగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామస్వామి, రంగస్వామి నాయుడు, తిమ్మప్ప, శ్రీనివాస్ ఆచారి, లక్ష్మీనారాయణ, మల్లికార్జున, శంకర్, గుడిసె శ్రీరాములు, రంగన్న, నీలకంఠప్ప, అంజి, అయ్యన్న, షణ్ముఖ, సుబ్బు, వెంకన్న, శ్రీనివాస్ చౌదరి, బాబు నాయుడు, చాంద్ బాషా, శీనా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గ రామేశ్వర ఆలయ అభివృద్ధికి పాటుపడతాం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** భ్రమరాంబిక బుగ్గ రామేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్‌లు అన్నారు. మండల పరిధిలోని కాల్వబుగ్గలో వెలసిన శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రహరీ గోడ నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఇంచార్జ్ మంత్రి రామానాయుడు నిధులు రూ.45లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆలయానికి వచ్చే భక్తులకు తగిన వసతులు కల్పించేందుకు తాము ఎప్పుడు ముందుంటామని అన్నారు. అనంతరం కాల్వ బుగ్గ గ్రామానికి చెందిన కార్యకర్త నాగ తిరుపత్తయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, డిఈ నాగిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షులు దగ్గుపాటి నాగిరెడ్డి, ఆలయ ఈఓ మద్దిలేటి,



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కాటనేని నారాయణ, కాల్వ గ్రామ టిడిపి నాయకులు రజాక్, శీను, హుసేనాపురం తెదేపా నాయకులు అన్వర్ బాషా, చందర్, పెద్దస్వామి, వడ్డే నారాయణ, షమీవుల్ల, గొల్ల నాగరాజు, గువ్వ రవికుమార్, పూజారి బజారు, జయకృష్ణ, సోమయాజులపల్లె రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో స్కీంలు లేవు..స్కాంలే..!

**– కోడుమూరు వైసిపి సమన్వయకర్త డా సతీష్**



క్యూఆర్ కోడ్ స్కాన్ పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** ఏడాది కూటమి పాలనలో స్కీంలు లేవని..అన్నీ స్కాంలేనని..కోడుమూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సతీష్ విమర్శించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో కర్నూలు మండల వైసిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికి అన్ని పథకాలు అందిస్తే ఈవిఎంల ద్వారా సిఎం అయిన చంద్రబాబు వైసిపి వాళ్లకు మేలు చేస్తే పాముకు పాలు పోసినట్లేనని చెబుతున్నారంటే ఆయన ఎంత దుర్మార్గపు ముఖ్యమంత్రినో ప్రజలు ఆలోచించాలన్నారు. చంద్రబాబును చూస్తే వెన్నుపోటు, నయవంచన, ప్రజలకు హామీలిచ్చి మోసం చేసిన మోసగాడుగా గుర్తుకు వస్తారన్నారు. దీపం పథకంలో ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తామని చెబితే ఆ దీపం వెలగకుండానే ఆరిపోయిందని ఎద్దేవ చేశారు. నియోజకవర్గంలో కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదని, అంతకు రెండురెట్లు మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ధైర్యంగా పోటీ చేసి మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. అనతరం డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను కర్నూలు మండల కన్వీనర్ మోహన్‌బాబు గజమాలతో సత్కరించారు. తదనంతరం క్యూఆర్ కోడ్ స్కాన్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో 40వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ నెంబర్, కోడుమూరు ఆర్టి విభాగం అధ్యక్షులు విక్రమసింహారెడ్డి, జడ్‌పిటిసి ప్రసన్న కుమార్, వైస్ ఎంపిపి నెహమియా, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జిల్లా డాక్టర్ సింగ్, అధ్యక్షులు హరికృష్ణ రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు డి వాసు, రేమట సంపత్ కుమార్, కార్మిక శాఖ జిల్లా ఉపాధ్యక్షులు ఆదాం, కోడుమూరు యువజన విభాగం అధ్యక్షులు ఎంకె వెంకటేష్, బూత్ కమిటీ అధ్యక్షులు గుజ్జల లక్ష్మీకాంతరెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు వినయ్ కుమార్ రెడ్డి, బొజ్జన్న, గిరి ప్రసాద్, శ్రీధర్ రెడ్డి, రవీంద్రాఎడ్డి, మహేశ్వర్ రెడ్డి, గోపాల్, కిషోర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చుమర్రి ఎత్తిపోతల ప్రాజెక్ట్ పూర్తి ప్రదాత ..!

- **రైతు బాంధవుడు మాండ్ర జన్మదిన వేడుకలు**
- **మాండ్ర ను సన్మానించిన పోలీస్ సిబ్బంది**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైతు బాంధవుడు, పేదల ఆశాజ్యోతి, ముచ్చుమర్రి ఎత్తిపోతల ప్రాజెక్ట్ పూర్తి ప్రదాత , సహన శీలి, స్నేహ శీలి నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం మండల పరిధిలోని అల్లూరులో ఆయన స్వగృహంలో మాండ్ర ఉమాదేవి సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలను ప్రజలు, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానుల ఆధ్వర్యంలో తమ అభిమాన నేతకు కేక్ లు కట్ చేసి మాండ్ర దంపతులను దుశ్శాలువతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుని దీవెనలతో ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, చక్కటి ఆరోగ్యంతో చల్లగా ఉండాలని వారు ఆకాంక్షించారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, నందికొట్కూరు రూరల్ ,పట్టణ సీఐ లు సుబ్రహ్మణ్యం, ప్రవీణ్ కుమార్ రెడ్డి నంద్యాల సీఐ సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు సీఐ సురేష్ రెడ్డిలు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తహశీల్దార్‌లు, చంద్రశేఖర్ నాయక్, శివరాముడు, సుభద్ర, ఉమారాణి, ఎంపీడీఓ సుబ్రహ్మ ణ్యం శర్మ, వ్యవసాయ కమిటీ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, పలుచాని మహేశ్వర రెడ్డి, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, గిరిశ్వర్ రెడ్డి, నారపు రెడ్డి, లింగస్వామి గౌడ్, శివరామి రెడ్డి, కౌన్సిలర్లు చిన్నరాజు, జాకీర్ హుసేన్, ఎస్సై లు తిరుపాలు, సురేష్ బాబు, చంద్రశేఖర్, ఓబులేసు, లక్ష్మి నారాయణ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కంభగిరి స్వామికి వెండి వస్తువుల వితరణ



వెండి నామాలు అలంకరిస్తున్న అర్చకులు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** శుద్ధమల్ల గ్రామంలో వెలసిన లక్ష్మి కంభగిరి స్వాముల వారికి నంద్యాల అయ్యలూరు మెట్ట గ్రామానికి చెందిన తాలారి కొండన్న దంపతులు వెండి నామాలు, కోరలు విరాళంగా అందజేశారు. ఎప్పటిలాగే శనివారం ప్రత్యేక పూజల అనంతరం భక్తులు అందించిన వెండి వస్తువులను స్వామివారికి అలంకరింపజేశారు. సాముహిక విష్ణు సహస్ర నామ పారాయణం, కుంకుమార్చనలు నిర్వహించామని అర్చకులు కమలేష్ శర్మ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే ఆర్ జంబులదిన్నె గ్రామంలో అభయాంజనేయ స్వామివారికి శనివారం పూజలు నిర్వహించినట్లు అర్చకులు లక్ష్మణ స్వామి తెలిపారు.

# నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య సదస్సు

- రోబోటిక్ శస్త్ర చికిత్సలతో మెరుగైన ఫలితాలు
- ప్రముఖ యురాలజీ సర్జన్ డాక్టర్ గోపీచంద్
- క్రమబద్ధమైన ఆహారపు అలవాట్లు మల బద్ధకం దూరంగా ఉంచుతాయి : ప్రముఖ జీర్ణాశయ వైద్య నిపుణులు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ సహకారంతో మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో "యూరాలజీ, జీర్ణాశయ చికిత్సలలో ఆధునిక విధానాలు" అన్న అంశంపై నంద్యాల ప్రాంత వైద్యులకు వైద్య సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్ నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభించారు. సదస్సులో యశోద హాస్పిటల్ సీనియర్ యూరాలజీ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ గోపీచంద్ "రోబోటిక్ శస్త్ర చికిత్స-ప్రయోజనాలు"అన్న అంశంపై ప్రసంగిస్తూ రోబోటిక్ శస్త్ర చికిత్స వలన మూత్రపిండాలు, మూత్రశయం, ప్రోస్టేట్ శస్త్ర చికిత్సలలో మరింత మెరుగైన నిర్దిష్ట ఫలితాలు సాధించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఆసుపత్రిలో ఉండే సమయం తగ్గుతుందన్నారు. శస్త్ర చికిత్స నిపుణులు రోబోటిక్ యంత్రాన్ని సమన్వయం చేస్తారన్నారు. "మల బద్ధకం పై అపోహలు"అన్న అంశంపై యశోద ఆసుపత్రి ప్రముఖ జీర్ణాశయ వైద్య నిపుణులు డాక్టర్ చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ క్రమబద్ధమైన ఆహారపు అలవాటు, ఆహారంలో తగిన మోతాదులో పీచుపదార్థాలు వాడడం ద్వారా మల బద్ధకం లేకుండా చూసుకోవచ్చు అన్నారు. మలబద్ధకం సమస్య ఎక్కువ కాలం కొనసాగినప్పుడు జీర్ణాశయ వ్యాధి నిపుణులను సంప్రదించడం అవసరమన్నారు. వక్తలను ఐఎంఏ నంద్యాల జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, వెల్ఫేర్ స్కీమ్ వైస్ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, నంద్యాల ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, ఎగ్జిక్యూటివ్ ప్రతినిధి అక్బర్,అధిక సంఖ్యలో నంద్యాల ప్రాంత వైద్యులు పాల్గొన్నారు.



డా.చంద్రశేఖర రెడ్డిని జ్ఞాపికతో సత్కరిస్తున్న ఐఎంఏ నంద్యాల వైద్యులు

# ఎల్లెల్సీ నీటిని విడుదల

**జలహారతిచేసిన ఇరిగేషన్ శాఖాధికారులు**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలం.తుంగభద్ర దిగువ కాలువ పరిదిలోని గంగవరం సెక్షన్ కాలువకు సాగునీరు వదలడంతోశనివారం ఎమ్మిగనూరు సబ్ డివిజన్ ఇరిగేషన్ శాఖ అధికారులైన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాండురంగయ్య డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విద్యాసాగర్. జూనియర్ అసిస్టెంట్ పరమేశ్ .డిస్ట్రిబ్యూటర్-26 కమిటీ చైర్మన్ సత్యన్నగౌడు. వర్క ఇన్స్పెక్టర్లు వెంకటేశులు సయ్యద్ గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి కాలువ సాగునీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా వారు అయకట్టు రైతులను ఉద్దేశించి మాట్లాడాతూ సాగు నీటిని అయకట్టు రైతులు సద్వినియోగం చేసుకోవాలని. అలాగే చివరి అయకట్టు భూములకు సాగునీరందేంచే భాధ్యత వర్క్ ఇన్స్పెక్టర్ లస్కర్లు దేనని అంతేకాకుండా అయకట్టు రైతులు కూడా ఇరిగేషన్ సిబ్బందికి సహకరించాలన్నారు. అలాగే సాగునీరు ద్వారా రైతులు తమపంటలను కాపాడు కోవాలని. అక్రమ అయకట్టును ప్రోత్సాహించారాదని వారు అన్నా రు. వివిధ గ్రామాల డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ల. ఇరిగే షన్ శాఖ సిబ్బంది. రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌రహిత నగరంగా తీర్చిదిద్దుతాం

**- నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్**


ప్రతిజ్ఞ చేస్తున్న కమీషనర్, ఏసి, ఉద్యోగులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలును ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా కలిసి రావాలని నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగరపాలక కార్యాలయంలో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన, ప్లాస్టిక్ వ్యర్థాలకు పునరుత్పాదక వస్తువుల అందజేత కేంద్రాలను కమీషనర్ ప్రారంభించారు. అనంతరం సెల్ఫీ పాయింట్ పరిశీలించి, ఉద్యోగులచే కమీషనర్ స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నేల కాలుష్యంలో కీలక భూమిక పోషిస్తున్న ప్లాస్టిక్ సంచులు మానవాళికి కాకుండా మూగజీవాల ప్రాణాలకు సైతం ఎన్నో అనర్థాలను తెచ్చి పెడుతుందని, ఇవి పర్యావరణానికి పెను ముప్పు అని పేర్కొన్నారు. వీటి స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగానికి ప్రజలు అలవాటు చేసుకోవాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు తన కర్తవ్యంగా భావించి జూట్ బ్యాగులను వినియోగించాలని, ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్న రాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ఆర్‌ఓ జునైద్, కార్పొరేటర్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అభివృద్ధి.. సంక్షేమం రెండు కళ్ళు..!

**- ఎమ్మెల్యే గిత్త జయసూర్య**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అభివృ ద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగుతుందని నందికొట్కూర్ ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో సుపరిపాల నలో- తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారంను గ్రామ సర్పంచ్ రవియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు .ఏడా ది కూటమి పాలనలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఎమ్మెల్యే జయసూర్య ప్రజలకు కరపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానంటూ ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాలలో తొలి అడుగు కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా సాగుతుందన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన, గ్రామాల్లో ఏ వీధికి వెళ్లిన అంతేగాక ఏవార్డుకి వెళ్లిన ప్రజలు నవ్వుతూ స్వాగతం పలుకుతున్నారని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. రాబోవు నాలుగేళ్లలో నందికొట్కూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని వాటి అమలు దిశగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కుల,మత వర్గాలు చూడకుండా ప్రజలందరికి మేలు చేసే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, అభివృద్ధితోపాటు అర్హులందరికీ సంక్షేమం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం స్వచ్ఛ దివాస్ సందర్భంగా గ్రామ హరిత రాయబారులను ఎమ్మెల్యే తో పాటు సర్పంచ్ అధికారులు దుశ్యాలువతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమం లో నందికొట్కూరు వ్యవసాయ కమిటీ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సబీహా పర్వీన్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శర్మ, వ్యవసాయ అధికారి షేక్షావలి, వెలుగు ఏపీయం శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ , ఆర్డబ్ల్యూసీ ఏఈ వేణు మాధురి , ఎంఈవో సుభాన్ ,పగిడ్యాల టీడీపీ మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర రెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుకుందాం

**మండల స్పెషల్ ఆఫీసర్ హరినాథ్ రెడ్డి**




**ప్యాపిలి, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని మండల స్పెషల్ ఆఫీసర్ హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఈవో శివకుమార్ గౌడ్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల భూ, వాయు, నీటి కాలుష్యం జరిగి సకల మానవాళికి ప్రమాదం కలుగుతుందన్నారు. ఒకసారి వాడే ప్లాస్టిక్ ని నిషేధించాలని ప్రజలను కోరారు. పట్టణంలోని దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే జరిమానా తో పాటు చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. అనంతరం మండల స్థాయి అధికారులు, విద్యార్థులు, సచివాలయ ఉద్యోగులు పట్టణ పురవీధుల గుండా తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సమీపంలో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్రకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భారతి, ఎంపీడీవో శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, పి ఆర్ ఏ ఈ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ టి. శ్రీనివాసులు, ఎన్. స్. స్. పి. ఓ. నవీన్ పాటి సిబ్బంది పాల్గొన్నారు

# ప్లాస్టిక్ నిషేదిద్దాం.. ఆరోగ్యాలను కాపాడుకుందాం

**జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్**


అవగాహన కల్పిస్తున్న జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్:** ప్లాస్టిక్ ను మన జీవితాల నుంచి నిషేధించి ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ తెలిపారు. స్వచ్ఛభారత్ స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం బండి ఆత్మకూరు లో అవగాహన కార్యక్రమంలో జెసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ప్లాస్టిక్ ను నిర్మూలించి స్వచ్ఛమైన సమాజాన్ని స్థాపించుకుందామన్నారు. ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు వెళ్లాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే ఎలాంటి అనారోగ్యాలు మన ధరిచేరకుండా ఉంటాయాని, అందుకోసం బాధ్యత కలిగిన పౌరులుగా సమాజం నుంచి పూర్తిగా ప్లాస్టిక్ నిషేధించి మన వంతుగా సమాజం కోసం పాటుపడాలన్నారు. అంతకంటే ముందు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేలా స్థానిక బస్టాండ్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు అవగాహన కల్పించేలా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. మండల స్థాయి అధికారులు బస్టాండ్ ఆవరణలో ఉన్న హెూటల్ యజమానులతో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ రెహమాన్, తహసిల్దారు పద్మావతి, ఇంచార్జ్ ఎంపీడీవో రామక్రిష్ణ వేణి, వెటర్నరీ డాక్టర్ అనూష, డి టి గురునాథం,మండల సర్వేయర్ షాహిన్ పర్వీన్, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, సర్పంచ్ సంధ్య,టిడిపి నాయకులు నందిపాటి నరసింహ రెడ్డి,జాకీర్ ఖాన్ ,వీఆర్వోలు నాగేశ్వరయ్య ,మౌలాలి ,అబ్దుల్ కలాం ఈశ్వర్, వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి అక్బర్వై,ద్య సిబ్బంది అంగన్వాడి వర్కర్లు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో వినాయక ఉత్సవాలు 9 రోజులు కాదు.. 5 రోజులే

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**నంద్యాలలో వినాయక చవితి ఉత్సవాలు తొమ్మిది రోజులు నిర్వహిస్తున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాలను నమ్మవద్దని వినాయక చవితి ఉత్సవాలను 5 రోజులే అని శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి గౌరవాధ్యక్షులు డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. రెండు రోజుల ఉంచి వస్తున్న ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. ఆగస్టు 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఐదు రోజుల పాటు వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గంగిశెట్టి విజయకుమార్, విహెచ్‌పి జిల్లా అధ్యక్షుడు చంద్రమౌళీశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుదాకర్, చలం, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ శ్రేణులు ప్రజల పక్షాన నిలబడి ధైర్యంగా ముందుకు పోదాం



క్యూఆర్ కోడ్ పత్రాలను చూపిస్తున్న దృశ్యం

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** నందికోట్కూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల, గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వైసీపీ శ్రేణులు అధైర్య పడకుండా ప్రజల పక్షాన నిలబడి ధైర్యంగా ముందుకుపోదామని, కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు తెలుపుతూ వైసీపీ జెండా ఎగుర వేయడానికి కష్టపడదామని నందికోట్కూరు వైసీపీ ఇన్‌చార్జి డాక్టర ధార సుధీర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వైసీపీ నాయకులు నరసింహ యాదవ్ ఇంటి వద్ద బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ ఇన్‌చార్జి ధార సుధీర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధార సుధీర్ మాట్లాడుతూ గెలిచినా, ఓడినా వైసీపీ శ్రేణులమైన మేము నిరంతరం ప్రజల మధ్యనే ఉంటామని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని అన్నారు. ఆ నాడు దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి కాకపోయినా నిత్యం ప్రజల మధ్యనే ఉండేవాడని, అదే ఆయనను ముఖ్యమంత్రిని చేసిందని అన్నారు. ఈనాటికి కూడా డాక్టర్ వైఎస్ఆర్‌కు పూజలు చేస్తూ ప్రజలు గుర్తు పెట్టుకున్న నాయకుడు ఆయన ఒక్కడేనని, ఆయన తరువాత మరో వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన అన్నారు. 1995లో ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడును 2019లో ముఖ్యమంత్రి అయిన వైఎస్ జగన్ ఆలోచనలకు ఏమీ పొంతనలేదని, ఆయన ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి స్థిరమైన ప్రజలకు మేలు చేసే ప్రాజెక్టులు కానీ, పథకాలు కానీ సొంతంగా చేయలేకపోయాడని విమర్శించారు. వైఎస్ఆర్ అంటేనే ఆరోగ్యశ్రీ, ఫీజురీయంబర్స్‌మెంట్, స్థిరమైన ప్రాజెక్టులు, అదే మాదిరిగా ఆయన తనయుడు జగన్ పేదలకు మేలు చేసే అమ్మ ఒడి, ఇంగ్లీష్ విద్యను తీసుకొని వచ్చారని ఆయన అన్నారు. ఏమన్న అంటే రాజకీయంలో సీనియర్ అంటాడు కానీ, ప్రజలకు స్థిరమైన పథకాలు చేశావా అని ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో సీఎం చంద్రబాబుకు మ్యానిఫెస్టోలో ఏమి చెప్పాలో అర్థం కాక జగన్ చెప్పిన పథకాలనే రెట్టింపు చేస్తామని చెప్పి సంవత్సరం ఒక నెల అయినా ఏమి చేయకుండా ప్రజలను మోసం చేస్తూ మహిళలకు ఉచిత బస్సులేదు, 18 ఏళ్ళు నిండి మహిళలకు రూ.1500 లేదు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లేదు, 50 సంవత్సరాలు పైబడిన వారికి కొత్త పింఛన్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేశాడని అన్నారు. 17వ తేదీన నందికోట్కూరు నియోజకవర్గం మల్యాల గ్రామానికి నీటి విడుదల చేయడానికి వచ్చిన సీఎం చంద్రబాబు మీకు చాలా చేయాలని ఉంది కానీ ఏమీ చేయలేని పరిస్థితి అంటున్నావు, చేయడానికి చేతకాక చేయలేకపోతే ముఖ్యమంత్రి పదవిని నుంచి దిగిపోమ్మని డాక్టర్ ధార సుధీర్ అన్నారు. 1995లో సీఎం అయిన చంద్రబాబు ఇప్పుడు సుపరిపాలన అంటూ ఘోరమైన పరిపాలన, ఘోరమైన ఆలోచన విధానాలతో ప్రజలను మభ్యపెడుతున్నాడని అన్నారు. కూటమి ప్రభుత్వ పరిపాలన ఏలా ఉందంటే ఏమిటీ అని ప్రశ్నించిన వైసీపీ శ్రేణులను జైల్‌లో పెట్టించడం, ఇబ్బందులకు గురి చేయడంతోనే వారి పాలన ముందుకు వెళ్తుందని అన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజలకు మోసం చేస్తున్న విషయాలపై ఎప్పుడూ ప్రజల మధ్య ఉండి ప్రజలకు వివరించాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మనం కష్టాల్లో ప్రజలకు అండగా ఉండి ప్రజలను కాపాడుకోవాలని అన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బాబు పథకాలు సక్రమంగా అందుతున్నాయా, పూర్తిగా అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో 9 మంది సభ్యులు ఉంటారని, వారి ద్వారా బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని అన్నారు. అనంతరం క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే కూటమి ప్రభుత్వ మ్యానిఫెస్టో వస్తుందని, కూటమి ప్రభుత్వం మీకు ఏమి పథకాలు అందించింది తెలుసుకొని చంద్రబాబు ప్రజలకు చేస్తున్న మోసాన్ని తెలపాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జగదీశ్వరరెడ్డి, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమలేశ్వరరెడ్డి , పి లింగాపురం గ్రామ సర్పంచ్ నాగార్జునరెడ్డి, మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు రమేష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నరసింహ యాదవ్, నరేష్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు దినేష్, యువ నాయకులు తరుణ్‌కుమార్‌రెడ్డి, వినయ్, రహంతుల్లా, చిన్నమల్లయ్య, లక్ష్మణ గౌడ్, చిన్న ఎర్రన్న, కృష్ణుడు, మల్లయ్య, హరి, సురేష్, సోషల్ మీడియా కన్వీనర్ కళ్యాణ్, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పూర్తిస్థాయి ఎరువులు



**పాములపాడు మేజర్ న్యూస్:** ప్రాథమిక సహకార సంఘం ద్వారా ఎరువుల పంపిణీ వ్యవసాయ అధికారిరైతులకు అవసరమైన ఎరువులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో సరఫరా చేస్తున్నట్టు మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం ఇస్కాల లోని రైతు సేవా కేంద్రంలో రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. ఎరువుల కొరత లేదని సోమవారం మధ్యా హ్నం లోగా రైతు సేవ కేంద్రాలకు చేరుకుంటాయని తెలిపారు . రైతులు అవసరానికి మించి ఎరువులు కొం టున్నారని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పూర్తిస్థాయిలో ఎరువులు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలని ఆయన కోరారు

## నకిలీ ఎరువులు,పురుగుల మందులను క్రిమినల్ కేసు బనాయిస్తాం

**హొళగుంద,మేజర్ న్యూస్:** ఫర్టిలైజర్ షాప్ యజమానులు ఫెస్ట్ సీడ్స్ యజమానులు రైతులకు నకిలీ ఎరువులను రసాయనిక మందులను బయోస్ను విక్రయిస్తే క్రిమినల్ కేసులను బనాయిస్తామని వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ హెచ్చరించారు. శనివారం వ్యవసాయ కార్యలయంలో వ్యాపారస్తులకు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని తెలియజేశారు. షాపులలో ధరల పట్టికలను ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపల సేల్స్ రిపోర్లట్ కార్యలయానికి అందజేయాలన్నారు. ఈ సమావేశంలో విస్తీర్ణాధికారి విరుపాక్షి ఎరువుల వ్యాపారస్తులు పాల్గొన్నారు

## పేదలను ఆదుకునేందుకు ధనవంతులే కానక్కర లేదు



మాట్లాడుతున్న ఎంపీడీవో రాధికా రెడ్డి

**బనగానపల్లి మేజర్ న్యూస్ :** పేదలను ఆదుకోవ డానికి ధనవంతులే కానక్కరలేదని బనగానపల్లి ఎంపీడీవో రాధికా రెడ్డి అన్నారు. శనివారం నాడు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవ నంలో మార్గదర్శి బంగారు కుటుంబం పై అధికారు లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బనగానపల్లి నియోజకవర్గం ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలను అవృద్ధిలోకి తీసుకరావడానికి ఆర్థిక సహాయమే చేయనక్కర లేదని వారు ఉన్నత మార్గంలో పయనించే విధంగా వెన్నంటి నడిపించే పేదరికం నుండి బయట పడుతారు. మార్గదర్శక ఉండాలంటే అది ధనవంతుల బాధ్యత అన్న భావనతో కొందరు ఉన్నారు. వారి అభ్యున్నతికి కేర్ టేకర్ సపోర్టర్గా గైడెన్స్ ఇచ్చేలా పేద కుటుంబానికి దత్తత తీసుకోవడానికి ఎవరైనా ముందుకు రావచ్చునని పేర్కొన్నారు. పేదరికాన్ని రూపు మాపేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మార్గ దర్శి బంగారు కుటుంబం కార్యక్రామనికి శ్రీకారం చుట్టిందని పేదరికంలో ఉన్న వారిని బంగారు కుటుంబాలుగ తీర్చిదిద్దడంలో అన్ని విధాలా సహాయం అందించే విధంగా దత్తత తీసుకునే మార్గదర్శుల ఎంపిక ప్రక్రియను చేపట్టామని మండలంలో ఇప్పటికే సచివాలయ పరిధిలోని సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## గుంతలను పూడ్చాలని వైసీపీ వినూత్న నిరసన



**ఆదోని, మేజర్ న్యూస్ :** రోడ్డులో గుంతలు పూడ్చాలని వైసీపీ నాయకులు మెడికల్ నాగరాజు, కుప్పలదొడ్డి గర్జప్ప, బీపి వీరేష్, డాబా మల్లిరెడ్డి, బజారప్ప, మధు, బారికి మల్లయ్య, మరలింగప్ప, బిపి బలరాంలు వినూత్న నిరసన వ్యక్తం చేశారు. శనివారం వారు మాట్లాడుతూ, ఆదోని – శిరుగుప్ప, పెద్దహరివాణం – హెబ్బటం రోడ్డు గుండా నిత్యం వందలాది వాహనాలు ప్రయాణీస్తున్నాయన్నారు. అయితే గుంతలు పెద్ద ఎత్తున రావడంతో పడడంతో వాహనదారులు ప్రయాణీంచాలంటే ఇబ్బంది పడుతున్నారన్నారు. సమస్య తెలిపినా అధికారులు గుంతలు పూడ్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14నెలలు రహదార్లను పట్టించుకోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూపర్ సిక్స్ హామీలను గాలికొదిలేసి వీరబాదుడు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎప్పుడని విద్యార్థులు, కాలేజీ యజమాన్యం ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కూడా సోషల్ మీడియాలో యాక్టిన్‌లా ఉంటారని పనిలో శూన్యమని ఏద్దేవా చేసి మాట్లాడారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, రోడ్డులో గుంతలు పూడ్చాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీసేవ నాగరాజు, కుప్పలదొడ్డి, మల్లప్ప, డాబా చంద్ర, బండి తిమ్మప్ప, మదిరె సర్పంచ్ నారాయణ, మహాలింగ, చిదానంద, వెల్డింగ్ శేషు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యాదవుల రెజంగ్‌లా రాజ్ కలశ యాత్ర

### – బైక్ ర్యాలీ– భారీగా పాల్గొన్న యాదవులు




రథయాత్రలో యాదవులు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** 1962 నవంబరు 18న రెజంగ్‌లా ప్రాంతంలో జరిగిన భారత్, చైనా యుద్ధంలో 114 మంది యాదవుల త్యాగానికి గుర్తుగా వీరమరణం పొందిన పవిత్రమైన ప్రదేశం రెజంగ్‌లా నుంచి మట్టిని తీసుకుని కలశాలు చేసి దేశంలో మొత్తం కలశ యాత్ర ప్రారంభించబడింది. ఈ యాత్ర ఏప్రిల్ 13వ తేదీ బీహార్ రాష్ట్రం నుంచి ప్రారంభమై జార్ఖండ్, పశ్చిమ బెంగాళ్, ఛత్తీస్ఘడ్, ఓడిశ్శా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పాండిచేరి, కేరళ, కర్ణాటక, తెలంగాణా, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హర్యానా, ఢిల్లీలో పర్యటించిన తరువాత నవంబరు 18న ఢిల్లీలోని జంతర్ మంతర్‌తో ముగుస్తుంది. ఈ యాత్రలో భాగంగా శనివారం మండలంలోని రేగడగూడూరు గ్రామం నుంచి వేల్పనూరు, వెలుగోడు మీదుగా బైక్ ర్యాలీ చేస్తూ యాత్ర ప్రారంభమైంది. యాత్రలో యాదవులు పాల్గొనడం జరిగింది. యాదవులు అందరు కలశానికి పూలామలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చింతల మోహన్ రావు యాదవ్, రాయలసీమ కన్వీనర్ శేషఫణి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు యాదవ్, జిల్లా కన్వీనర్ శివకృష్ణ యాదవ్, రాఘవేంద్ర యాదవ్, నాగేశ్వర్ రావు యాదవ్, ఎల్లయ్య యాదవ్, లక్ష్మీదేవి యాదవ్, పాల్గొన్నారు.

## బాబు షూరిటీ–మోసం గ్యారంటీ

### – మాజీ ఎమ్మెల్యే కాటసాని



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు అర్బన్ 37వ వార్డులో బాబు షూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి వైసిపి నాయకులతో ఇంటింటికి వెళ్లి మహిళలు, వృద్ధులతో మాట్లాడారు. ఎవరిని అడిగిన కూడా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని ప్రతిదాంట్లో కోతలు పెట్టి పథకాలు కొందరికే ఇస్తున్నారని వాపోయారు. కొత్త పించన్లు ఇవ్వలేదని, ఉచిత బస్సు అమలు కాలేదని, రేషన్ షాపులకు వెళ్లి రేషన్ తెచ్చుకోవాలంటే చాలా ఇబ్బంది పడుతున్నామన్నారు. వైసిపి పార్టీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్‌ను ప్రజలతో స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను తెలుసుకోవాలని కాటసాని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్పొరేటర్లు శ్వేతరెడ్డి, దండు లక్ష్మీకాంతరెడ్డి, నారాయణ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, షరీఫ్, భాస్కర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఖాదర్ బాష, గంగులు, బాలచంద్రారెడ్డి, సోమశేఖర్, ఖాదర్, ఇషాక్‌బాషా, తిమ్మన్న, మధుమోహన్ రెడ్డి, భీమేశ్వర రెడ్డి, ఎద్దుల శివారెడ్డి, రాజు, పెద్ద మస్తాన్, చిన్న మస్తాన్, తిరుపాల్, పెద్దన్న, తిరుమలేష్ గౌడ్, లక్ష్మీపతి, శ్రీనివాసులు, చిన్న మాధవస్వామి, గోరంట్ల మాధవస్వామి, ఖలీల్, దుర్గా ప్రసాద్, నాయుడు, ఇనుస్, సాయి తదితరులున్నారు.

## విద్యుత్ శాఖలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర



**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడవ శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్రలో భాగంగా ఎండ్ ప్లాస్టిక్ పొల్యూషన్ అనే అంశం మీద విద్యుత్ అధికారులందరు ప్రతిజ్ఞ చేసి విద్యుత్ శాఖలోని అన్ని ఆవరణాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఉమాపతి మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు కార్యాలయంలోకి అనుమ తించబడవన్నారు. ఉద్యోగులందరు ఈ నిబంధనను పాటిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ పి ఓబులేష్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ జే చిన్న రాఘవులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత



**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతమన అందరి బాధ్యత అని డబ్ల్యూ కొత్త పల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉస్సేని నేగల అన్నారు రాష్టంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు కాలుష్య నియంత్రణ కు ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం డబ్ల్యూ కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఉస్సేని నేగల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యన్ని అంతం చేయడానికి ప్రతి ఒక్కరు బాద్యతాయుగంగా కృషి చేయాలనీ అయన అన్నారు అలాగే ప్లాస్టిక్ రహిత సమాజమే ఆరోగ్యభవిష్యత్ కు దోహదపడుతుందని అయన అన్నారు ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్రతపాటించి స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు గ్రామంలో ర్యాలీ నిర్వహించి మెయిన్ సెంటర్ నందు మానవహారం గా ఏర్పడి పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమం లో శ్రమాధానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే శంకల్పంకోసం కట్టుబడి ఉంటానని, పరిశుభ్రత కొరకు నేనువేసిన ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని సుబ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముచూ ఈ రోజునుండి నాతోటివారికి కూడా స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలనపై మరియు ప్రత్యామ్నాయ వినియోగంపై అవగాహనా కల్పించేదిశగా ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు నావంతు కృషి చేస్తున్నానని ప్రతిజ్ఞ చేశారు అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రాథమిక వైద్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉస్సేని నేగల, విస్తరణ అధికారి నల్లమల బాబయ్య, పర్యవేక్షణ అధికారి భాగ్యమ్మ, సీనియర్ సహాయకులు కన్నయ్య, స్టాఫ్ నర్సెస్ జ్యోతి, రాణి మద్దిలేటమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ సిరాజ్, ఫార్మసిస్ట్ సుదర్శనరావు పాల్గొన్నారు

# బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :**స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మున్సిపాలిటీ మరియు మండల వైసీపీ నాయకులు , ముఖ్య కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే గంగుల నాని శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి అవుతుదని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వం విస్మరించిన హామీలను ,చేసిన మోసాలను ప్రజలకు తెలియచెప్పేందుకు బాబు సూరి టీ బి మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మన అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పడం జరిగిందన్నారు. ప్రతి గ్రామం నందు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు కోటా



ప్రభుత్వం చేసిన మోసాన్ని తెలియజేపాలని మాజీ ఎమ్మెల్యే గంగుల నాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నర్సింహారెడ్డి, వైసిపి నాయకులు సింగం వెంకటేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, గంగుల రామిరెడ్డి, వైసీపీ కౌన్సిలరులు, ఎంపీటీసీలు జడ్పీటీసీల పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో వెలుగోడు గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేంద్ర ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచు జయపాల్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు 30 మందిని సన్మానించారు. అనంతరం సర్పంచు, పంచాయతీ కార్యదర్శిలు మాట్లాడుతూ జులై 19 నుంచి ఆగష్టు 15వ తేదీ వరకు ప్లాస్టిక్ కాలుష్యము అంతములో భాగంగా ప్లాస్టిక్ రహిత గ్రామంగా అడుగులు ముందుకు వేయాలని తెలిపారు. ఒక్కసారి వాడిన ప్లాస్టిక్‌ను మరలా వాడకూడదని అలా వాడితే జరిమానా విధించడంతో పాటు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



పట్టుబడిన ఇసుక ట్రాక్టర్

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు మండల పరిధిలోని దూపాడు గ్రామంలో హంద్రీనీవా నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను గ్రామ రెవెన్యూ అధికారి సతీష్ చంద్ర తన సిబ్బందితో దాడులు చేసి పట్టుకొని తహశీల్దార్ కె ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసు నమోదు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి సతీష్ చంద్ర, రెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో హామీలు ఏమయ్యాయిబాబు



కార్యకర్తలతో మాట్లాడుతున్న డాక్టర్ దారా సుధీర్

**మిడుతూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మిడుతూరులో బాబు సూరిటి. భవిష్యత్తు గ్యారంటీ అయితే ఎన్నికలయ్యాక బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనేది ప్రజలకు తెలిసి వచ్చిందని నందికొట్కూర్ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డాక్టర్ దారా సుధీర్ అన్నారు అనంతరం మండల వైసీపీ కన్వీనర్ తువ్వా లోకేశ్వర్ రెడ్డి ఇంట్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు అనంతరం ఇంటింటికి తిరుగుతూ బాబు సూరిటి ..మోసం గ్యారంటీ కూటమి ప్రభుత్వం మోసాలను ఎండగట్టాడు ఎన్నికలపుడు సూపర్ సిక్స్, సూపర్ సెవన్ అంటూ దత్తపుత్రుడితో కలిసి మ్యానిఫెస్టో విడుదల చేశారని, ఇంటింటికి బాండ్లు, కరపత్రాలు పంచి పెట్టారని, ఇవన్నీ ప్రతి ఇంటికి పంచారని, మొదటి ఏడాది అరకొర కేటాయింపులేనని, ఇచ్చింది పెద్ద బోడి సున్నా అని ఎద్దేవా చేశారు. రెండో ఏడాది బడ్జెట్ అదే పోలికలతో ఉందన్నారు. సూపర్ సిక్స్, సూపర్ సెవన్ గురించి మాట్లాడితే ప్రధానమైన హామీల్లో యువతకు ఉద్యోగాలపై చంద్రబాబు చెప్పిన హామీ ఏమైందన్నారు. నిరుద్యోగులకు రూ.3వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తామన్నారని, 20లక్షల ఉద్యోగులు వచ్చే వరకు రూ.3వేల భృతి ఇస్తామన్నారని, గత ఏడాది బడ్జెట్‌లో నిరుద్యోగ భృతికి రూ.7200 కోట్లు కేటాయించాల్సి ఉంటుందని, ఆ ప్రస్తావనే లేదన్నారు.ఈ ఏడాది బడ్జెట్‌లో కూడా అది లేదన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ఇచ్చేశామని . ఆరున్నర లక్షల కోట్ల పెట్టుబడులు, నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్టు ప్రసంగాలలో కూటమికి నాయకులు చెప్పుకుంటున్నారుఅని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ తువ్వా లోకేశ్వర్ రెడ్డి జెడ్పిటిసి యుగంధర్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శివరామ కృష్ణారెడ్డి వైస్ ఎంపీపీ నబిరసూల్, మల్లేశ్వర్ రెడ్డి సర్పంచ్ వెంకటేశ్వర్లు వైసిపి నాయకులు భూత్ ఇంచార్జిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి.!

**-జిల్లా పరిషత్ ఎక్సక్యూటివ్ అధికారి నాసరరెడ్డి.**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని అందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జడ్పీసిఈఓ నాసరరెడ్డి సూచించారు. శనివారం మండలంలోని ముడుమాల గ్రామంలో పర్యటించిన అధికారులు ప్రజలకు సీజనల్ వ్యాధులు డెంగీ,మలేరియా, టైఫాయిడ్,కలరా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అందుకు ప్రజలు వేడిచేసి చల్లర్చిన గోరువెచ్చని నీరు తీసుకువాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఈగలు, దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చలించాలని గ్రామఅధికారులకు సూచించారు.ఈకార్యక్రమంలో జడ్పీ సిఈఓ నాసంరెడ్డి, డిపిఓ జి.భాస్కర్,ఎంపీడీఓ రాణెమ్మ,డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, పంచాయతీ సెక్రటరీలు,సచివాలయ సిబ్బంది హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా వైకాపా కార్యాలయం

**– బుట్టా కుటంబంకు ఘనంగా సన్మానాలు**

**– వివిధ విభాగాల నాయకులతో కలకల**



**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** వైకాపాను బలోపేతం చేసేందుకు పార్టీ అదినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలకు రాష్ట్రంలో ఎలా యితే కార్యకర్తలు , అభిమానుల సందడి ఉంటుందో అలానే వివిద విభాగాలలో పదవులు దక్కించుకుని పార్టీ పదవులు పొందిన పట్టణ, మండల నాయకులతో ఎమ్మిగనూరు వైకాపా కార్యాలయం కోలాహలంగా కనిసిస్తుంది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గోనెగండ్ల మండల కేంద్రంగా జరిగిన పార్టీ స్థాయి విస్తృతాస్థాయి సమావేశంకు అక్కడి మండల నాయకులు, గ్రామాలన నాయకులు, కార్యకర్తలు వివిద విభాగాల అధ్యక్షులు , కార్యదర్శలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని శనివారం విజయవంతం చేశారు. బుట్టారేణుక కుటంబంకు సాదరంగా పెద్దెత్తున ఆహ్వానం పలికారు.పార్టీ శ్రేణులను ఉద్దేశించి బుట్టా రేణుక మాట్లాడుతూ కూటమి పాలనను గ్రామాల్లో ఇంటింటా తిరిగి హామీలు మరిచిన సంగతి వివరించాలని , స్థానిక ఎన్నికల్లో గెలుపుకోసం ఇప్పటి నుండే కృషి చెయ్యాలన్నారు. అలాగే మండల నాయకులు మాట్లాడుతూ మన పోరాటం జగ నన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆకాంక్షతో ఇక్కడ పార్టీ అభ్యర్థి గెలుపుకు కూడా శ్రమించాలన్నారు. ఇదిలా ఉండగా పట్టణ రైతు విభాగం అధ్యక్షులు శ్రీదర్‌రెడ్డి , మహిళావిభాగం అధ్యక్షురాలు లలితారెడ్డి, నందవరం మండంల మహిళా నాయకురాలు సావిత్రమ్మ తదితరులు బుట్టా రేణుక , బుట్టా నీలకంఠ, బుట్టా ప్రతుల్‌లకు పుష్పగుచ్చాలు అందించి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. మహిళా విభాగం అధ్యక్షరాలు లలితారెడ్డి గజమాలతో సత్కరించారు. దీంతో బుట్టా కార్యాలయం వైకాపా శ్రేణులతో కలకలలాడుతూనే ఉంది. ఇదిలా ఉండగా మున్సిపల్ కౌన్సిలర్ బజారికి బిసి సెల్ అధ్యక్షులుగాను తనయుడు రాజుకు యువజన విభాగం అధ్యక్షులుగా నియమించడంతో ఆదివారం పార్టీ కార్యలయం ముందు గొప్ప సన్మాణ కార్యక్రమం చేపట్టారు. ఇదుకు పార్టీ నాయకులకు ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ, వివిద మండలాల వైకాపనా నేతలు పాల్గొన్నారు.

# ట్రేడ్ బకాయిలను చెల్లించకపోతే దుకాణం సీజ్

**ః– పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు**




**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** నగరం లో ఉన్న వాణిజ్య సముదాయాల దుకాణదారులు తమ ట్రేడ్ లైసెన్స్ బకాయిలను తక్షణమే చెల్లించకపోతే దుకాణాలను సీజ్ చేస్తామని నగరపాలక పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు హెచ్చరించారు. శనివారం ఆయన ఖడక్‌పుర, అంబేద్కర్ సర్కిల్ తదితర ప్రాంతాల్లో ట్రేడ్ లైసెన్స్ మొండి బకాయిల దుకాణదారులను సీజ్ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థకు పన్నులే కీలకమని, వాటిని దుకాణదారులు సకాలంలో చెల్లించి, నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. గత నాలుగురోజులుగా నగరవ్యాప్తంగా ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని, ప్రతి సచివాలయ పరిధిలో ప్రత్యేక బృందాలతో బకాయిలను వసూలు చేస్తున్నట్లు నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో తనిఖీదారులు జిలానీ, మునిస్వామి, హుస్సేన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకుల మనోభావాలు దెబ్బతీసిన జెసి ప్రభాకర్ రెడ్డి



మాట్లాడుతున్న వాల్మీకి నాయకులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ ః**అనంతపురం జిల్లా పంచాయతీ శాఖ అధికారి నాగరాజు నాయుడుపై జెసి ప్రభాకర్ రెడ్డి అనుచిత ప్రవర్తనతో వాల్మీకుల మనోభావాలను దెబ్బతీశారని కర్నూలు జిల్లా వాల్మీకి సీనియర్ నేత కుబేరస్వామి, వాల్మీకి బోయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తలారి కృష్ణ నాయుడు, వాల్మీకి బోయ సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి బస్తిపాటి మల్లికార్జుననాయుడు, బోయ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులునాయుడు, జెవిఐపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర ఈశ్వరయ్యలు అన్నారు. శనివారం సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, హోం మంత్రి అనితలకు వారు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జెసి ప్రభాకర్ రెడ్డి చేసిన అనుచిత ప్రవర్తనను తీవ్రంగా ఖండిచారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే మొత్తం వాల్మీకి జాతి ఏకమై, ఒకే తాటిపైకి వచ్చి ఆలోచించాల్సిన సమయం వస్తుందని తీవ్రంగా హెచ్చరించారు. మా ఓట్లతో గెలిచి రాజకీయ జీవితం గడుపుతూ మా జాతిలోని అధికారులను విచక్షణరహితంగా, పరుష పదజాలంతో దూషించడం సరైంది కాదన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండ జెసి ప్రభాకర్ రెడ్డిపై తగిన చర్యలు తీసుకోవాలని వాల్మీకి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు కుంపటి కృష్ణయ్య, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత కోవెలకుంట్లగా మారుద్దాం

**– మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**




కోవెలకుంట్లలో ర్యాలీ నిర్వహిస్తున్న మంత్రి, అధికారులు, విద్యార్థులు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లను ప్లాస్టిక్ రహిత కోవెలకుంట్లగా మారుద్దామని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం కోవెలకుంట్లలో చేపట్టిన స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనార్థల గురించి వివరించారు. చెట్లు నాటడం ద్వారా కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు, ప్రజలకు వివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కూటమి నేతలతో కలిసి స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తమ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞపూని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టం, అనారోగ్యం భారీన పడుతున్న అంశాలపై ప్రజలు మరింత అవగాహన తెచ్చుకోవాలని అన్నారు. ఆరోగ్యం, భావీ తరాల భవిష్యత్తు కోసం ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరూ సహకరించాలని అన్నారు. బనగానపల్లెలో తన సతీమణి ఇందిరమ్మ సహకారంతో 80 శాతం పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. కోవెలకుంట్లలో కూడా అదే స్ఫూర్తితో మార్పు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వర ప్రసాదరావు, ఈవోపీఆర్‌డీ ప్రకాష్ నాయుడు, ఇన్‌చార్జి తహసీల్దార్ పవన్‌కుమార్‌రెడ్డి, టీడీపీ నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు గువ్వల సుబ్బారెడ్డి, రేవనూరు ఏవీ సుబ్బారెడ్డి, గడ్డం అమర్‌నాథ్‌రెడ్డి, రాజశేఖర్, మురళీమోహన్‌రెడ్డి, తదితర నాయకులు పాలొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కార మార్గమే ప్రజాదర్బార్ మంత్రి ఫరూక్




ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న మంత్రి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ప్రజలు తమ సమస్యలతో ఇబ్బందులు పడుతూ సతమతమవుతుంటారని, వారి సమస్యలకు సత్వర పరిష్కార మార్గమే ప్రజాదర్బార్ అని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. శనివారం నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్)లో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక, పలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కాలయాపన, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ప్రజలకు ప్రజాదర్బార్ మంచి అవకాశమని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం పలు రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పాలన పై ప్రజల్లో సంతృప్తి

**– ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి**



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నన్నూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నిర్వహించారు. కూటమి నాయకులతో కలిసి గ్రామంలో ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, పాణ్యం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఆదెన్నలు పర్యటిస్తూ ప్రజలు అందుకున్న పథకాలు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి, పాణ్యం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, ఓర్వకల్లు రాంభూపాల్ రెడ్డి, విశ్వేశ్వర రెడ్డి, నన్నూరు సొసైటీ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, ఖాజామియ్య, విజయుడు, పట్టెల మోహన్, సర్కార్, శంషుద్దీన్, కానాల రాంభూపాల్ రెడ్డి, కానాల చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీపతి బుజ్జప్ప, రెడ్డి మనోహర్ రెడ్డి, కె శేఖర్, ఎల్ఐసి మద్దయ్య, అయ్యన్న, శ్రీరాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయలసీమ జోన్‌లో 33మంది ఎస్ఐలకు సిఐలుగా పదోన్నతి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రాయలసీమ జోన్‌లోని 33మంది ఎస్ఐలకు సిఐలుగా పదోన్నతి కల్పించే ప్యానల్ లిస్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. ఇందులో ఇంటలిజెన్స్, రైల్వే, సివిల్ శాఖల్లో ఉన్న ఎస్ఐలు త్వరలో ప్రభుత్వ అనుమతితో సిఐలుగా పదోన్నతి పొందనున్నారు. ఇందులో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన బి మధుసుదన్, ఎస్ లక్ష్మి నారాయణ, ఎల్ శివాంజల్, ఏపి శ్రీనివాసులు, ఎ ధనుంజయ, పి తిమ్మయ్య, ఎన్ హనుమంతయ్య, ఆర్ జయశేఖర్‌లు ఉన్నారు.

# ట్రిపుల్ ఐటిలో నేడు 7వ స్నాతకోత్సవం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ అండ్ డిజైన్ మ్యానుఫాక్చరింగ్(ట్రిపుల్ ఐటి డిఎం)కర్నూలులో 7వ స్నాతకోత్సవం వేడుకను నేడు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ గురుమూర్తి తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం సందర్భంగా విద్య, నైపుణ్యం, యొక్క పరాకాష్టను గ్రాడ్యుయేట్ విద్యార్థులకు కొత్త ప్రయాణాల ప్రారంభాన్ని సూచిస్తుందన్నారు. ఈ వేడుకలో మొత్తం 206డిగ్రీలు అందచేస్తామన్నారు. ఇందులో 183 బ్యాచులర్ ఆఫ్ టెక్నాలజీ(బిటెక్) గ్రాడ్యుయేట్‌లు, 19మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ(ఎంటెక్) పోస్ట్ గ్రాడ్యుయేట్‌లు మరియు 4డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పిహెచ్‌డి) పట్టాలు అందచేస్తుందని తెలిపారు. ఈ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వి నారాయణన్ అంతరిక్ష శాఖ కార్యదర్శి, ఇస్రో చైర్మన్ మరియు ట్రిపుల్ ఐటీ డిఎం కర్నూలు, చైర్‌పర్సన్ డాక్టర్ దేశ్‌మణి విజయలక్ష్మి, ప్రొఫెసర్ పిఎస్ మూర్తిలు హాజరవుతున్నట్లు తెలిపారు.

# శ్రీశైల మల్లన్న సేవలో హైకోర్టు జడ్జి



ఆలయ రాజగోపురం వద్ద స్వాగతం పలుకుతున్న దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను ఏపీ హైకోర్టు జడ్జి జస్టిస్ వై.లక్ష్మణ రావు శనివారం దర్శించుకున్నారు.ఆలయ రాజగోపురం వద్ద ఆలయ ఈవో యం.శ్రీనివాసరావు, పిఆర్ఓ టి.శ్రీనివాసరావు,అధికారులు,అర్చక స్వాములు సాంప్రదాయబద్ధంగా ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా జడ్జి దంపతులు శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం అందించగా ఈవోశేష వస్త్రం,లడ్డూ ప్రసాదాలు, చిత్రపటంతో సత్కరించారు.

# శ్రీశైలంలో పూజారి పై కేసు నమోదు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల ఆలయ హుండీలో దొంగతనానికి పాల్పడిన పూజారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ జి.ప్రసాదరావు తెలిపారు.దేవస్థానంలో కాంట్రాక్టు బేసిక్ పై పని చేస్తున్న విద్యాసాగర్ గత 16వ తేదీన తెల్లవారుజామున సమయంలో గర్భాలయం ఎదురుగల క్లాత్ హుండీలో దొంగతనానికి పాల్పడినట్లు దేవస్థానం అధికారులు గుర్తించినట్లు తెలిపారు.ఆలయ సివిఎస్ఓ ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ బ్యాగ్ వద్దు..కాటన్ బ్యాగు ముద్దు..

**– జిల్లా వైద్యాధికారి డాక్టర్ పి శాంతికళ**



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి డా.పి శాంతికళ

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగరంలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి కార్యాలయంలో శనివారం జిల్లా అధికారి డాక్టర్ పి శాంతికళ ఆద్వర్యంలో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛత దివాస్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛత దివాస్‌గా పరిగణిస్తూ ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడమే ప్రధాన కారణం అని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పట్టణ కేంద్రాలు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ నందు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వలన భూమి, నీరు , గాలి కలుషితమై మానవాళి ఆరోగ్యానికి సమస్యలు తలెత్తుతాయన్నారు. ప్రోగ్రాం అధికారులు కార్యాలయ సిబ్బందితో కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ బ్యాగ్ వద్దు కాటన్ ముద్దు, ప్లాస్టిక్ కవర్ వాడకు ప్రాణాలు తీయకు, పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదాలతో ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఎటిఓ డాక్టర్ భాస్కర్, కార్యాలయ పరిపాలన అధికారి అరుణ, డిఐఓ డాక్టర్ నాగప్రసాద్ బాబు, డిపిఓ డాక్టర్ ఉమా, పిఓఆర్బి ఎస్కే డాక్టర్ మహేశ్వర ప్రసాద్, ఎస్‌సిపి నోడల్ ఆఫీసర్ డాక్టర్ రఘు, డిపిఓ డిబిసిఎస్ డాక్టర్ సంధ్య, డిఎంఓ నూకరాజు, డిఎంఓ శ్రీనివాసన్ శెట్టి, స్టాఫ్ స్టాటిస్టికల్ ఆఫీసర్ హేమ సుందర్, డిపిఓ విజయరాజు, డిపిహెచ్ఎన్ఓ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నా.

# అన్నదాతకు అండగా ఎమ్మెల్యే బుడ్డా



**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఎగువన కురిసిన వర్షాలతో జలాశయాలన్నీ నిండు కుండలా మారాయి. జలాశయాలలో జలకళతో బండిఆత్మకూరు మండలం లోని రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బాణకచెర్ల వద్ద సాగునీరు విడుదల చేయడంతో బండిఆత్మకూరు మండలంలోని చెరువులన్నింటికి జలకళ సంతరించుకుంది. అన్నదాతలు ఎంతో ఉత్సాహంగా వరి నారుమల్లు పోసుకునేందుకు సిద్ధమయ్యారు. అన్నదాతలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని నారాయణాపురంలోని బ్రాహ్మణ చెరువు నీటి సంఘం అధ్యక్షులు పాల శంకర్ ఆధ్వర్యంలో శనివారం జలహారతి ఇచ్చి తూము ద్వారా సాగునీరు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల చిన్ననీటి జలవనరుల శాఖ డిఈ మురళీకృష్ణ, ఏఈ అర్జున్ సింగ్, ఎన్.కృష్ణుడు, వెంకటసుబ్బయ్య, ఖాదర్ బాషా, నాగిరెడ్డి, అనంతయ్య, నీటి సంఘం డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తంగరడోనలో టెంకాయల వేలం రూ.2 లక్షల 70వేలు

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గ్రామంలో వెలుగొందుతున్న శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాములవారి దశమి ఉత్సవాల సందర్భంగా టెంకాయల వేలం పాటను ఆదోనికి చెందిన రాంబాబు రూ.2లక్షల 70వేలకు పాటపాడి దక్కించుకున్నట్లు ఆలయ ధర్మకర్త పార్వతి గ్రామ పెద్దలు తెలిపారు. శనివారం స్థానిక చింతలముని స్వామి దేవాలయం ఆవరణంలో వేలం పాటను నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మకర్త పార్వతి మాట్లాడుతూ, ఆగస్టు 3,4వ తేదిల్లో జరుగు దశమి ఉత్సవాలకు టెంకాయల వేలం పాట నిర్వహించామన్నారు. ఈ వేలం పాటలో 5మంది పాటదారులు పాల్గొన్నారు. గత ఏడాది ఒక లక్ష 61వేలు పోయింది. ఈ ఏడాది 2లక్షల 70వేలుపోగా ఒక లక్ష 10వేలు ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామిరెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు వెంకన్న, ఎంపిటీసీ నరసన్న, పులికొండ రంగన్న, మాబు, కృష్ణమూర్తి, రంగారెడ్డి, దస్తగిరి, శివప్ప, రంగముని, రాముడు, నల్లారెడ్డి, వెంకటరామిరెడ్డి, మలేశప్ప, రాముడు, నల్లన్న, ఈశ్వరప్ప, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శారదా పీఠంలో నవమ ఆరాధన మహోత్సవాలు



**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కాకనూరు గ్రామంలో ఉన్న శ్రీ శారదా పీఠంలో జులై 20, 21వ తేదీల్లో శ్రీ జగద్గురు సరస్వతి నారాయణ తీర్థ మహాస్వామి వారి నవమ ఆరాధన మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శివయోగేంద్ర సరస్వతి స్వామి వారు తెలియజేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు మట్లాడుతూ ఆదివారం గంగా పూజా, గణపతి పూజలతో ప్రారంభమైన నవమ ఆరాధన మహోత్సవాలు పుణ్యాహవాచనం, గురువుకు పంచామృతాభిషేకం, మహామంగళ హారతి, తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రెండవ రోజు సోమవారం గణపతి పూజ, గురుపాదక పూజ, లక్ష్మి గణపతి హోమం, గురు హోమాలు నిర్వహించడం జరుగుతుందని సోమవారం రాత్రి సామూహిక భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆరాధన మహోత్సవాల్లో పాల్గొన్న వారందరికి స్వామి వారి తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ చేయడం జరుగుతుందని తెలిపారు.